# క్రికెట్ (ఏపీఎల్) ఔరాంగబాద్ లో ప్రీమియర్ లీగ్ ప్రారంభం

మెదక్ జిల్లా ప్రతినిధి,బాలా గౌడ్ శుభోదయం(శుభోదయం న్యూస్):

మెదక్ మున్సిపాలిటీలోని మోదటి వార్డులా ఏ పీ యల్ ప్రీమియర్ లీగ్ ప్రారంభం అయ్యింది. లెజెంట్స్, ఈగిల్స్, టైగర్–, రైసర్స్, వా రియర్ ఐదు టీమ్ లు పాల్గొన్నాయి.ఈ ప్రీమియర్ లీగ్ కు స్పాన్సర్స్ గా బుడ్డ రాజు భూపతి యాదవ్ ,డాక్టర్ కృష్ణ, సత్యం యాదవ్, కస్తూరి యాదగరి, బుడ్డ సత్యనారాయణ క్రికెట్ సామాగ్రిని క్రీడాకారులకు అందజేశారు. ప్రీమియర్ లీగ్ కు హవెలి ఘనపూర్ మండలం ఎస్ ఐ సత్యనారాయణ టాస్ వేసి ప్రీమియర్ లీగ్ ను (ఏ పీ యల్) రెండవ సిజన్ ను ప్రారంభించారు.. ఈ ఐదు టీమ్ ల విజేతలకు మొదటి బహుమతి గా 3500 రూ. సెకండ్ బహుమతి 2500 రూ నగదుగా క్రీడాకారులకు అందజేయనున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల వల్ల మానసిక ఉల్లాసంగా ఉంటుందని నిర్వాహకులు చెప్పారు. ఏ పీ యల్ రెండవ సిజన్ లో యువకులు హోరా హోరిగా ఆడుతున్నారని చెప్పారు. ఈ ప్రీమియర్ లీగ్ లో ఐదు టీంలు నువ్వా–నేనా అన్నట్లు అడారని క్రీడాకారులకు మంచి భవిష్యత్తు వుంటుందని ప్రశంసించారు.క్రీడాల్లో గెలుపు ఓటమి సహజమని ఓటమి చెందిన్నప్పుడు గెలుపు కు తొలి మెట్టు గా భావించాలన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ బడ్డ రాజు, మాజీ కౌన్సిలర్ భీమరి కిషోర్, భూపతి యాదవ్,సత్యం యాదవ్,బుడ్డ సత్యనారాయణ, కత్తురి యాదగిరి, డీలర్ వేంకటేశం,నాగన్నగారి గోపాల్ గౌడ్, మాస్కురి శ్రీనివాస్, నాగన్నగారి శ్రీను, దుర్గేం ధర్ పటేల్ చరణ్ తేజ్,భరత్, శేఖర్,ఈశ్వర్, టి రాజు టీమ్ కెప్టెన్ గా వుంటూ వారి తోపాటు క్రీడాకారులు పాల్గొన్నారు. ఆదివారం రోజున రెండవ సిజన్ ప్రారంభం అయిందని మంగళ వారం ముగుస్తుందని నిర్వాహకులు తెలియజేశారు.



## ఏకశిలా ప్లాట్ యజమానులకు అండగా ఉంటాం

మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్

ఘట్కేసర్, రిపోర్టర్(శుభోదయం న్యూస్):



పోచారం డివిజన్ పరిధిలోని కొర్రెములలో ఏకశిలా వెంచర్ ప్లాట్ యజమానులపై, రియల్ ఎస్టేట్ వ్యాపారి వెంకటేష్ అనుచరుల దాడి విషయం తెలుసుకున్న మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆదివారం భాదితులను పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏకశిలా ప్లాట్ యజమానులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొర్రెముల ఏకశిలా వెంచర్ ప్లాట్ యజమానులపై దాడి హేయమైన చర్య అని అన్నారు. రెవిన్యూ అధికారులు, పోలీసులు ఈ వ్యవహారంలో ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. రియల్ ఎస్టేట్ వ్యాపారి పై పోలీసులు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయంలో దోషులను శిక్షించాలని వెంచర్ యజమానులకు న్యాయం జరిగే వరకు వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపి ఏనుగు సుదర్శన్ రెడ్డి, మండల భీజేపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీ ఫైనల్ విన్నర్గా నాసూర్లబాద్ టీమ్

బీర్కూర్ ప్రతినిధి(శుభోదయం న్యూస్):



కామారెడ్డి జిల్లా బీర్కూర్ గ్రామం లో ఈగల్ ప్రీమియం లీగ్ ఆధ్వర్యం కబడ్డీ పోటీలు నిర్వహించినట్టు వార్డు సభ్యులు మేకల రాహుల్ అన్నారు. నాసూర్లబాద్ కి సంబంధించిన జె.కె వారియర్స్ కబడ్డీ ఫైనల్ విన్నర్ గా నిలిచారు. ఈ కార్యక్రమానికి మొదటి బహుమతి స్పాన్సర్ గా 7000 రూపాయలు మేకల రాహుల్ అందించగా 2వ బహుమతి కుర్రి కృష్ణ 3500 రూపాయలు అందించారు. ఈ కార్యక్రమానికి స్పాన్సర్స్ గా గాండ్ల సంతోష్,బండ సాయిలు,రెంజల్ సాయిలు ఉన్నారు. ఈ కార్యక్రమానికి ముందుండి అన్నివిధాలుగా నడిపించిన ఆర్గనైజర్స్ గా మణికంఠ,రాజు సింగ్,హరీష్, బబ్లూ, సాయి రామ్, లక్ష్మణ్, వెంకట్,వివేక్,వెంకట్ లు ఉన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ అరిగే ధర్మతేజ,మండల సబ్ ఇన్స్పెక్టర్ మహేందర్, ఉపసర్పంచ్ పరమేష్ పంతులు లు ఉన్నారు.

## గోమాత కు అంత్యక్రియలు నిర్వహించిన గ్రామస్థులు

బీర్కూర్ ప్రతినిధి(శుభోదయం న్యూస్):



గ్రామంలో మాందబాధ హన్మండ్లు కు చెందిన ఆవు విషపూరిత ఆహారం తిని మృత్యువాత పడడం తో స్పందించిన గ్రామ ఉపసర్పంచ్ పరమేష్ పంతులు,వార్డు సభ్యులు ప్రశాంత్ యాదవ్, మాలిగే మహేష్,అరిగే భాస్కర్,ఆకుల నవీన్,మేకల రాహుల్ లు అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మారుతి,సాయి కుమార్ లు పాల్గొన్నారు.

## ఘనంగా వివేకానంద జయంతి ఉత్సవాల ముగింపు

ఘట్కేసర్, రిపోర్టర్ (శుభోదయం న్యూస్):



ఘట్కేసర్ డివిజన్ పరిధిలో స్వామి వివేకానంద ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివేకానంద జయంతి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ఘట్కేసర్ లోని గురుకుల్ కళాశాల మైదానం లో గత వారం రోజులు గా జరుగుతున్న క్రీడా పోటీల ముగింపు కార్యక్రమం బహుమతి ప్రధానోత్సవం, రంగోలి ఘనంగా నిర్వహించారు . కాగా వివేకానంద జయంతి ఉత్సవాలు ముగిసినట్లు ఉత్సవ సమితి కన్వీనర్ వి. హనుమాన్ కో–కన్వీనర్లు బచ్చు నాగేశ్ కుమార్ గుప్త , సోమసాని రమేష్ పెరికి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంగళంపల్లి శ్రీహరి ( తెలంగాణ ఆర్ట్స్ అండ్ కల్చర్ డిపార్ట్మెంట్ కన్వీనర్ ) విచ్చేసి మార్గదర్శనం చేశారు. అనంతరం బహుమతి ప్రదానం చేశారు. చివరి రోజు రంగోలిలో బాగంగా సుమారు 300 మంది మహిళలు పాల్గొన్నారు. రంగోళిలో మొదటి బహుమతిగా 10,000/– రెండవ బహుమతి గా 5,000/– మూడవ బహుమతి గా 2,500/– రూపాయలు మరియు పాల్గొన్న ప్రతి ఒక్కరికీ చీరలు అందజేశారు .క్రికెట్ , వాలీబాల్ , కబడ్డీ , క్యారమ్స్ మరియు వ్యాసరచన పోటీలలో గెలిచిన , ఓడిన, పాల్గొన్న ప్రతి ఒక్కరికి నగదు మరియు ట్రోఫీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథులుగా మాజీ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి,రాంరెడ్డి,ముల్లి పావని జంగయ్య యాదవ్, అబ్బసాని యాదగిరి యాదవ్,జర్నలిస్ట్ నవత, కొమ్మిడి శోభ రెడ్డి, కొమ్మిడి మైపాల్ రెడ్డి,కంభం లక్ష్మారెడ్డి, మారం లక్ష్మారెడ్డి, రేసు లక్ష్మారెడ్డి, వీరేశ్ కుమార్, సార శ్రీనివాస్, చుక్కల రవిశంకర్, మంగు శ్రీనివాస్ గుండ్ల రామతీర్థ మంగు రాధిక, శుభాషిణి, నరేష్ విక్రాంత్ రెడ్డి, పల్లె శివ మరియు నాయకులు కార్యకర్తలు, పుర ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రైల్వే కాంట్రాక్టర్ టిప్పర్ నిర్లక్ష్యం.. తూప్రాన్‌లో తృటిలో తప్పిన పెను ప్రమాదం





మెదక్ జిల్లా ప్రతినిధి, బాలా గౌడ్(శుభోదయం న్యూస్):

మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి రైల్వే గేట్ సమీపంలో శుక్రవారం తృటిలో ఒక భారీ ప్రమాదం తప్పింది. రైల్వే పనుల నిమిత్తం నడుస్తున్న కాంట్రాక్టర్ టిప్పర్ అతివేగంగా, నిర్లక్ష్యంగా నడపడం వల్ల పంట పొలంలో ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది. ఈ ఘటనలో విద్యుత్ స్తంభం విరిగి, లైవ్ కరెంట్ వైర్లతో సహా వ్యవసాయ రైతు పొలంలో పడిపోయింది. పోలుకు విద్యుత్ సరఫరా కొనసాగుతుండడంతో క్షణాల పాటు రైతులు, స్థానికులు భయాందోళనకు గురయ్యారు. అదృష్టవశాత్తూ ఆ సమయంలో పొలంలో ఎవ్వరూ లేకపోవడంతో ప్రాణనష్టం తప్పిందని స్థానికులు తెలిపారు. అదే సమయంలో అక్కడ జనావాసాలు లేదా రైతులు పనిచేస్తున్నట్లయితే భారీ ప్రమాదం జరిగేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై పలువురు రైతులు, ప్రజా సంఘాల నాయకులు మీడియాతో మాట్లాడుతూ రైల్వే కాంట్రాక్టర్ టిప్పర్ డ్రైవర్లు లైసెన్స్ లేకుండా, అతివేగంగా వాహనాలు నడుపుతున్నారని ఆరోపించారు. సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహించడంతో ఇటువంటి ప్రమాదాలు జరుగుతున్నాయని మండిపడ్డారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి, లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతున్న డ్రైవర్లపై, అలాగే రైల్వే కాంట్రాక్టర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు చేపట్టాలని కోరారు.

## ఘనంగా సీనియర్ బీఆర్ఎస్ నాయకులు చిలుకప్రసాద్ జన్మదిన వేడుకలు

రామగుండం మండలం, రిపోర్టర్(శుభోదయం న్యూస్):




దళిత సామాజిక హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ సీనియర్ నాయకులు చిలక ప్రసాద్ గారి జన్మదిన సందర్భంగా.. జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ ప్రసాద్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజెశారు. దళిత సంఘాల నాయకులు వివిధ రాజకీయ పార్టీల నేతలు స్వచ్ఛంద సంఘాలు మిత్ర బృందం తన జన్మదిన వేడుకల ను ఈరోజు స్థానిక చౌరస్తాలో టీబీజీకేఎస్ కేంద్ర కార్యాలయం లో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా పలువురు రాజకీయ పార్టీలు పుర ప్రముఖులు స్వచ్ఛంద సంఘాల నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. సందర్భంగా వివిధ పార్టీల నాయకులు శుభాకాంక్షలు తెలియజేస్తూ రామగుండం నియోజక వర్గంలో ప్రసాద్ ఈ ప్రాంత ప్రజల కోసం దళితుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో క్రియాశీల పాత్ర పోషించిన ప్రసాద్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో ఘనంగా జరుపుకోవాలని రానున్న రోజుల్లో మరి ఎంతో ఉన్నతమైన పదవుల్లో కొనసాగాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో.. దళిత సంఘాల నాయకులు కనుకుంట్ల రమేష్, పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ పురమాల తిరుపతి, గద్దల అనిల్ కుమార్, మారముల్లా మల్లయ్య, రొడ్డ సంపత్, టిఆర్ఎస్ది పార్టీ నాయకులు డాక్టర్ వాసంపల్లి ఆనంద్ బాబు, ఈదునూరి నర్సింగ్, తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు

## వెంగళయపల్లి గ్రామంలో విషాదం మల్లెపు చిన్న వెంకటయ్య మృతి బాధాకరం వారి కుటుంబానికి సానుభూతి తెలిపిన గ్రామ పార్టీ నేతలు

తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్(శుభోదయం న్యూస్):



వెంగళయపల్లి గ్రామానికి చెందిన మల్లెపు చిన్న వెంకటయ్య (మేస్త్రి), అనారోగ్య సమస్యలతో మృతి చెందారు. ఆయన మృతితో గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. ఈ సందర్భంగా చిన్న వెంకటయ్య కుటుంబాన్ని బిఆర్ఎస్ గ్రామ నాయకులు పరామర్శించారు. కుటుంబ పెద్దను కోల్పోవడం అత్యంత బాధాకరమని వారు తెలిపారు. చిన్న వెంకటయ్య కుటుంబానికి రూ.5,000/– ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. కుటుంబానికి అండగా నిలిచి సానుభూతి తెలియజేయడం వల్ల గ్రామంలో మంచి సమాజ నిర్మాణానికి దోహదపడుతుందని గ్రామస్తులు అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో బిల్లా కాంతారెడ్డి, జగన్మోహన్ రెడ్డి, బండి శేఖర్, సంజీవరెడ్డి, బీజేపీ నాయకులు రామ్మోహన్ రెడ్డి, జైపాల్ రెడ్డి, లక్ష్మారెడ్డి,రవి గౌడ్.మాజీ సర్పంచ్ వెంకటేష్, మల్లెపు బాలయ్య, వార్డు నెంబర్ సభ్యురాలు దేవమ్మ తదితరులు హాజరై మృతునికి నివాళులర్పించారు.

## నూతన సర్పంచ్& ఉప సర్పంచ్ సన్మాన కార్యక్రమం

గద్వాల్, జిల్లా ప్రతినిధి – రమేష్ (శుభోదయం న్యూస్) :



ఆదివారం హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో ఏర్పాటు చేసిన నూతన సర్పంచ్ మరియు ఉప సర్పంచులు సన్మాన కార్యక్రమం మరియు 2026 క్యాలెండర్ ఆవిష్కరణ కు ముఖ్య అతిధిగా హాజరైన... జెడ్పి మాజీ చైర్ పర్సన్ గద్వాల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సరిత తిరుపతయ్య ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ.మొన్న జరిగిన సర్పంచ్ ఎలక్షన్స్ లో గెలుపొందిన కుల బంధావులకు శుభాకాంక్షలు తెలుపుతూ భవిష్యత్తు లో రాజకీయం గా మరెన్నో ఉన్నత పదవులు పొందాలని విద్య,వ్యాపారలలో రానించాలని కుల బంధువులు అందరు ఐక్యత గా ఉంటూ ముందుకు వెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో... కురుమ సంఘం నాయకులు,నూతన సర్పంచులు,కుల బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## మైనంపల్లిని కలిసిన జంపన ప్రతాప్

తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్(శుభోదయం న్యూస్):

మల్కాజ్ గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్ రావు జన్మదినం పురస్కసారించుకొని, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచం అందజేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బోయిన్ పల్లి కమిటీ ఛైర్మెన్ రాగిరు ఆనంద్ బాబు, తదితరులు పాల్గొన్నారు.



